

పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

## బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపునకు సహకరించాలి

**ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు**

మహబూబాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ) : బీఆర్‌ఎస్ మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అందరం కలిసికట్టు పనిచేసి బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల వేణు, బానోత్ హరిసింగ్, అరెంపుల విజయమ్మ, నిమ్మల శ్రీనివాస్, నెల్లికుదురు వైస్ ఎంపీపీ వెంకటేశ్, కేసముద్రం సర్పంచ్ బట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎన్నికలకు చకచకా ఏర్పాట్లు

- 24 మంది నోడల్ అధికారులు
- 3,500 మంది ఎన్నికల సిబ్బంది
- త్వరలో అందరికీ శిక్షణ



అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, అక్టోబర్19 (నమస్తే తెలంగాణ): జిల్లాలో ఎన్నికల నిర్వహణకు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి శశాంక నోడల్ అధికారులు, అబ్జర్వర్లతో మాట్లాడుతూ సజావుగా ఎన్నికలు జరిగేలా ముందుకెళ్తున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం ఇపపటికే 18 మంది నోడల్ అధికారులను నియమించారు. ఒక్కో నోడల్ అధికారికి ఒక్కో బాధ్యతను అప్పగించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) నోడల్ అధికారిగా జడ్పీ డిప్యూటీ సీఈవో పీ నర్మద, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులుగా జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, డాక్టర్ సుధాకర్, ఎలక్ట్రానికల్ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టం (ఈటీపీబీఎస్) అధికారిగా భూగర్భజల శాఖ జిల్లా అధికారి వీ సురేశ్, లాజిస్టిక్ అండ్ మెటీరియల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిగా పశు సంవర్ధకశాఖ జిల్లా అధికారి డాక్టర్ టీ సుధాకర్, అబ్జర్వర్లు, ఎన్నికల సిబందికి శిక్షణ అధికారిగా ఉద్యాన శాఖ జిల్లా అధికారి కే సూర్యానారాయణ, మానవ వనరుల (హెచ్‌ఆర్) అధికారిగా జిల్లా ప్రణాళిక అధికారి పీ సుబ్బారావు, సంక్షేమ నోడల్ అధికారులుగా మత్స్యశాఖ జిల్లా అధికారి నాగమణి, జిల్లా ఉపాధి అధికారి రామకృష్ణ, ఈవీఎంలు, వీవీప్యాట్‌ల నోడల్ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం డేవిడ్, రవాణా నిర్వహణ నోడల్ అధికారిగా రవాణాశాఖ జిల్లా అధికారి ఎం వెంకన్న, సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పాటిస్పేషన్ (ఎస్‌వీఈఈపీ) నోడల్ అధికారిగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సన్యాసయ్య, లా అండ్ ఆర్డర్ నిర్వహణ నోడల్‌అధికారిగా జిల్లా అదనపు ఎస్పీ చెన్నయ్య, బ్యాలెట్ పేపర్ నోడల్ అధికారిగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఎం నరసింహస్వామి, మీడియా నోడల్ అధికారిగా డీపీఆర్వో శ్రీనివాసరావు, ఐటీ అండ్ టెక్నాలజీ అధికారిగా భూగర్భజలశాఖ డిప్యూటీ డైరెక్టర్ సురేశ్, ఈ జిల్లా అధికారిగా మేనేజర్ జే ప్రశాంత్‌కుమార్, అబ్జర్వర్స్ నోడల్ అధికారిగా జిల్లా వ్యవసా య అధికారి లక్ష్మీనారాయణ, ఫిర్యాదుల నిర్వహణ నోడల్ అధికారిగా ప్రణాళిక శాఖ స్టాటిస్టిక్స్ అధికారి కే విజయలక్ష్మి, పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతుల నోడల్ అధికారులుగా జడ్పీ సీఈవో రమాదేవి, పంచాయతీరాజ్ ఈఈ కే సురేశ్, ఎన్పీడీసీఎల్ డీఈ సతీశ్, మిషన్ భగీరథ ఈఈ సురేందర్‌ను నియమించారు. కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ అధికారిగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహమూర్తిని నియమించారు.

జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు 3,500మంది ఉద్యోగులను నియమించారు. పోలింగ్, కౌంటింగ్ సమయంలో విధుల్లో ఉండేలా ఉద్యోగులను ఎంపిక చేశారు. వీరి వివరాలను ఆన్‌లైన్ చేస్తున్నారు. త్వరలోనే అందరికీ శిక్షణ ఇవ్వనున్నారు. మహబూబాబాద్, డోర్నకల్ అసెంబీ నియోజకవర్గాల పరిధిలో 539 పోలింగ్ కేంద్రాలు ఉండగా, సుమారుగా 2,400మంది ఉద్యోగుల అవసరం ఉన్నది. పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు, పెద్దవంగర, ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడ, గంగారం, ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని బయ్యారం, గార్ల మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో పనిచేసేందుకు 600మంది ఉద్యోగులను ఎంపిక చేశారు. అత్యవసర సమయంలో వినియోగించేందుకు మరో 500 మంది వెయిటింగ్‌లో పెట్టారు. మొత్తంగా 3,500 మంది ఉద్యోగులను ఎంపిక చేశారు. ఎన్నికల విధుల్లో ఉద్యోగులు ఎవరైనా అనారోగ్యం బారిన పడినా, ఇతర సమస్యలు తలెత్తి విధులకు హాజరుకాకుంటే వారి స్థానంలో వెయిటింగ్‌లో సిబ్బందిని నియమిచనున్నారు. ఒక పోలింగ్ కేంద్రంలో పోలింగ్ అధికారి (పీవో), అసిస్టెంట్ ఫోలింగ్ అధికారి (ఏపీవో)తో పాటు మరో ముగ్గురు సిబ్బంది ఉండనున్నారు.

## తనిఖీల్లో రూ. 12.12 లక్షలు పట్టివేత



పట్టుకున్న నగదును చూపిస్తున్న పోలీసులు

మొగుళ్లపల్లి, అక్టోబర్ 19 : మండల కేంద్రంలోని పెద్దవాగు వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన ఇంటర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ. 12.12 లక్షల నగదును పట్టుకున్నట్లు ఎస్సై జాడి శ్రీధర్ తెలిపారు. మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన జన్నె శోభ, గూడెపు లక్ష్మి, దర్శనాల రాజేశ్వరి ఆటోలో వెళుతుండగా వారిని తనిఖీ చేశామన్నారు. శోభ, లక్ష్మి వద్ద రూ. 4 లక్షల చొప్పున, రాజేశ్వరి వద్ద రూ 4.12 లక్షలు లభించినట్లు తెలిపారు. వారు ఎలాంటి ఆధారాలు చూపనందున నగదును సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అవకాశమివ్వండి.. అభివృద్ధి చేస్తా

- సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం
- కాంగ్రెస్ నాయకులు ములుగుకు ఏం చేశారు?
- ఆదివాసీలను అవమానించిన మీకు ఓటు అడిగే హక్కు లేదు
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి



సమావేశంలో మాట్లాడుతున్న బడే నాగజ్యోతి

వెంకటాపూర్, అక్టోబర్ 19: సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని, తనకు ఒక్క అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్‌ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యాతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతుబంధు పెట్టుబడి సాయం అందించి రైతుల పాలిట దేవుడు అయ్యారని, ములుగులో మెడికల్ కాలేజీ ఇచ్చారని, ప్రతి మండలానికి దవాఖాన కట్టించి కార్పొరేట్ స్థాయిలో వైద్య అందిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలు తెలిసిన కేసీఆర్‌నే గెలిపిస్తారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ ఇల్లు కట్టుకున్న తర్వాతనే తాను ఇల్లు కట్టుకుంటానని, తనను ఆశీర్వదిస్తే ములుగును అభివృద్ధి చేసి చూస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ములుగుకు ఏం చేశారని ఇక్కడికి వచ్చారని, ఆదిలాబాద్‌లో ఆదివాసీ, బంజారా బిడ్డలను అవమానించారని, ఓటు అడిగేహక్కు రాహుల్, ప్రియాంకాగాంధీకి లేదని పేర్కొన్నారు.సమ్మక- సారక్క జాతరకు జాతీయ హోదా గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారని, గతంలో 60 ఏళ్లు పాలించినప్పుడు ఎందుకు జాయతీ హోదా ఇవ్వలేదో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. మీరు ఏది చెబుతే అది నమ్మే పరిస్తితిలో తెలంగాణ ప్రజలు లేరని, వారే ఓటుతో తగిన బుద్ధి చెబుతారని పేరొన్నారు. సమావేశంలో మూడు మండలాల ఇన్‌చార్జులు సాంబారి సమ్మారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, ఎంపీపీ బుర్ర రజితా సమ్మయ్య, జడ్పీటీసీ జీ రుద్రమదేవీఅశోక్, జిల్లా సీనియర్ నాయకులు మల్క రమేశ్, మురళీధర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, ఎంపీటీసీ పోశాల అనితా వీరమల్లు, మాజీ అధ్యక్షుడు కూరెళ్ల రామాచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ గెలుపునకు పాటుపడాలి**

ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్ గెలుపునకు పాటుపడాలని పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. వెంకటాపురంలో మండల అధ్యక్షుడు లింగాల రమణాడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు, ఇన్‌చార్జిల సమావేశానికి ముఖ్య అతిథులుగా బడే నాగజ్యోతి, మూడు మండలాల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి ఇంటికి, ప్రతి గడపకు వెళ్లి పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభు త్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఇతర పార్టీల వారు బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను కాపీ కొట్టండం హాస్యాస్పదంగా ఉన్నదని అన్నా రు. అనంతరం సమ్మారావు మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో హర్జినాయక్, డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★GNM నర్సులు, అనుభవం గల LAB టెక్నిషియన్స్ & OT అసిస్టెంట్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM
NTW-0305

★Receptionist & Pre primary teachers in School, Requirements: Female, Fluent English, Any Degree/ B.Tech, Salary: 5000/- to 8000/-, # Opp. Rio Water Plant, Gopalpur, HNK. 8309245271.
NTW-321569

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565